# ఆంధ్రప్రదేశ్
# సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం

సమాచార పత్రిక - 5

మార్చి, 2011

- సంపాదకీయం
- ప్రపంచబ్యాంకు మధ్యంతర సమీక్ష - ముఖ్యాంశాలు
- ప్రాజక్టు సారాంశం
- సమాజ అధారిత సంస్థల బలోపేతం
- భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం
- వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవా కార్యక్రమాలు









రాష్ట్ర పథక సంచాలకులు
ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకం విజయవంతంగా చక్కని ఆదరణతో మూడు సంవత్సరాలు ముగించుకున్న సందర్భంగా ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం మధ్యంతర సమీక్ష నిర్వహించడానికి రాష్ట్రాన్ని సందర్శించినారు. ఈ సమీక్షలో భాగంగా "నిర్దేశించబడిన ప్రాజెక్టు అభివృద్ధి ఉద్దేశ్యాలను ప్రశంసిస్తూ ప్రాజెక్టు అభివృద్ధి ఫలాలను లబ్ధిదారులకు అందించే విధానంపై సంతృప్తి ని వ్యక్త పరచినారు."

ఈ పథకం అడుగిడిన నాలుగో సంవత్సరములో, గుర్తించిన చెరువులలో భౌతిక పనులను పూర్తిచేయడంలో ధృఢనిశ్చయం కలిగి వుండి నిర్ధారించిన ఆయకట్టు 2.50 లక్షల హెక్టార్ల భూమికి సాగు నీరు అందించుటకు కృత నిశ్చయంతో వున్నారు.

ఈ సమాచార ప్రతిలో నిర్ధారించిన ప్రధాన అంశాలైన ఉత్పాదకతను పెంపొందించడం, సమర్థవంతమైన నీటివినియోగం మరియు చెరువు యొక్క సుస్థిర నిర్వహణ మరియు యాజమాన్యం మొదలగునవి అంశాలలో రాష్ట్రమంతట ప్రాథమిక లబ్ధిదారులను ఉత్తేజపరిచే విధంగా వున్నాయి. నీటి వనరుల వినియోగంలో సరైన పద్ధతిని అవలంబించవలసి వున్నది. ఉపరితల నీరుపారుదల లేని ప్రాంతములందు భూగర్భజలమే వ్యవసాయదారుని యొక్క జీవనాడి. శ్రీ మురళికృష్ణప్ప విజయం ఇతరులను ఎంతో ఉత్తేజపరచే విగా వున్నాయి. అదేవిధంగా శ్రీ కిమానాయక్, శ్రీ వెంకటరెడ్డి మరియు శ్రీమతి మంజుల విజయగాథలు కూడా ఇతరులకు స్ఫూర్తిని కల్గించేవిగా వున్నాయి.

# ప్రపంచ బ్యాంకు మధ్యంతర సమీక్ష

ప్రపంచ బ్యాంకు వారు ప్రాజెక్టు మధ్యంతర సమీక్ష కోసం సెప్టెంబరు 13 నుంచి 21, 2010 తేదిలలో ప్రాజెక్టు జిల్లాలను సందర్శించి సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమయంలో నిర్దేశించిన ప్రాజెక్టు ఉద్దేశ్యాలను ప్రశంసిస్తూ ప్రాజెక్టు అభివృద్ధి ఫలాలను కమ్యూనిటీకి అందించే విధానంపై సంతృప్తి వ్యక్తపరిచినారు.

నీటి సంఘాల సామర్థ్యాలను పెంపొందించటానికి చేపట్టిన కార్యక్రమాల వలన నీటి సంఘాల విధులు మరియు బాధ్యతలపై అవగాహన పెంపొందించడంలో, రికార్డులను సక్రమముగా నిర్వహించడంలో తోడ్పడుచున్నది. అదేవిధంగా వ్యవసాయ ఉత్పాదకత ముఖ్య సూచికలలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరే విధంగా వుంది. మరో సంతోషకరమైన విషయం ఏమిటంటే శాంపిల్ పద్ధతిలో మిషన్ పరిశీలించిన చెరువులలో భౌతిక నిర్మాణాల నాణ్యత చాలావరకు వృద్ధి చెందిందని, చెరువు కట్టను పటిష్టపరిచే విషయములో కొన్ని సూచనలు సూచించినారు. చెరువు పనులు జరిగేటప్పుడు నీటి సంఘం యొక్క భాగస్వామ్యములో నాణ్యతాపర మైన పనులు జరిగే విధంగా తమవంతు బాధ్యతను నీటి సంఘం సభ్యులు నిర్వర్తించినారు. ఆగస్టు మరియు సెప్టెంబరు 2010 నెలలలో చెరువుల సంరక్షణ మరియు నిర్వహణ బాధ్యతను 120 నీటి సంఘాలకు బదిలీ చేయడం జరిగింది. నీటి సంఘాలను బలోపేతం మరియు సుస్థిరపరిచే కార్యక్రమమును చేపట్టి వాటి పనితీరు మెరుగుపరచి, స్వయం సమృద్ధి సాధించే విధంగా ప్రాజెక్టు కృషిచేయాలి.

– ప్రపంచబ్యాంకు మధ్యంతర సమీక్ష నివేదిక

**ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకం - అంశాల వారిగా చెరువుల యొక్క పనితీరు (మార్చి - 2011)**

| క్రమ సంఖ్య | కార్యక్రమము | కేటాయించిన మార్కులు | మార్కులు పొందిన చెరువుల సంఖ్య | | | | మొత్తం చెరువుల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| | | | >75% (A) | 50-75% (B) | 25-50% (C) | <25% (D) | |
| సంస్థాగత అభివృద్ధి | | | | | | | |
| 1 | భవిష్యనిధి (కార్పస్) | 25 | 1760 | 0 | 0 | 248 | 2008 |
| 2 | కార్యాలయ నిర్వహణ | 3 | 1711 | 0 | 0 | 297 | 2008 |
| 3 | పుస్తకాల నిర్వహణ | 3 | 1679 | 131 | 84 | 114 | 2008 |
| 4 | సమావేశములలో 100శాతం హాజరు | 3 | 461 | 1074 | 178 | 295 | 2008 |
| 5 | ప్యారా వర్కర్లను గుర్తించడం | 3 | 1921 | 0 | 0 | 87 | 2008 |
| 6 | పూర్తికాబడిన శిక్షణలు | 3 | 455 | 589 | 559 | 405 | 2008 |
| | సంస్థాగత అభివృద్ధికి కేటాయించిన మార్కులు | **40** | | | | | |
| వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవలు | | | | | | | |
| 7 | రైతుల శిక్షణలు | 6 | 159 | 299 | 713 | 838 | 2008 |
| 8 | క్షేత్ర పర్యటనలు | 4 | 16 | 109 | 616 | 1277 | 2008 |
| 9 | "శ్రీ" చెరువులు | 6 | 0 | 0 | 0 | 103 | 103 |
| 10 | మార్కెటింగ్ ఒప్పందాలు | 5 | 6 | 0 | 0 | 264 | 270 |
| 11 | కృత్రిమ గర్భధారణ కార్యక్రమము | 4 | 351 | 0 | 0 | 1657 | 2008 |
| 12 | చేపల పెంపకము | 5 | 229 | 0 | 0 | 140 | 369 |
| | వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవలకు మార్కులు | **30** | | | | | |
| చెరువు వ్యవస్థ అభివృద్ధి కార్యక్రమాలు | | | | | | | |
| 13 | ప్రారంభపు పనులు | 6 | 1807 | 0 | 0 | 27 | 1834 |
| 14 | టెండరు పనుల నిర్వహణ | 10 | 1452 | 0 | 0 | 91 | 1543 |
| 15 | అదనంగా సాగు అయిన ఆయకట్టు | 4 | 405 | 58 | 33 | 1446 | 1936 |
| 16 | ఖర్చు | 10 | 600 | 303 | 349 | 684 | 1936 |
| | చెరువు వ్యవస్థ అభివృద్ధికి కేటాయించిన మార్కులు | **30** | | | | | |
| | మొత్తం మార్కులు | **100** | **116** | **1401** | **349** | **0** | **1936** |

# ప్రాజక్టు సారాంశము

## అమలైన భౌతిక పనుల వివరాలు (మార్చి 2011)

| నెం. | జిల్లా | ప్రాజెక్టు చెరువులు | ఆయకట్టు (హెక్టార్లలో) | పరిపాలన పరమైన అను మతులు | ప్రారంభమైన పనులు | |
|---|---|---|---|---|---|---|
| | | | | | సాగునీటి సంఘం | టెండరు |
| 1 | ఆదిలాబాద్ | 57 | 6,456 | 56 | 54 | 29 |
| 2 | అనంతపురం | 142 | 17,432 | 142 | 138 | 121 |
| 3 | చిత్తూరు | 167 | 17,099 | 166 | 160 | 131 |
| 4 | తూర్పు గోదావరి | 18 | 1,281 | 18 | 17 | 17 |
| 5 | కడప | 63 | 9,761 | 63 | 62 | 62 |
| 6 | కరీంనగర్ | 67 | 7,375 | 67 | 66 | 43 |
| 7 | ఖమ్మం | 104 | 17,152 | 104 | 103 | 94 |
| 8 | కృష్ణా | 65 | 9,560 | 59 | 52 | 48 |
| 9 | కర్నూలు | 44 | 5,969 | 44 | 44 | 44 |
| 10 | మహబూబ్‌నగర్ | 277 | 26,368 | 273 | 271 | 215 |
| 11 | మెదక్ | 192 | 18,669 | 190 | 189 | 180 |
| 12 | నల్గొండ | 136 | 13,364 | 135 | 121 | 61 |
| 13 | నెల్లూరు | 127 | 23,422 | 124 | 124 | 102 |
| 14 | నిజామాబాద్ | 46 | 6,112 | 46 | 42 | 33 |
| 15 | ప్రకాశం | 40 | 7,010 | 39 | 37 | 30 |
| 16 | రంగారెడ్డి | 41 | 6,305 | 40 | 40 | 40 |
| 17 | శ్రీకాకుళం | 91 | 7,680 | 75 | 68 | 73 |
| 18 | విజయనగరం | 92 | 11,015 | 86 | 74 | 71 |
| 19 | విశాఖపట్నం | 132 | 12,296 | 80 | 57 | 60 |
| 20 | వరంగల్ | 121 | 16,903 | 120 | 116 | 94 |
| 21 | పశ్చిమ గోదావరి | 13 | 2,380 | 9 | 0 | 0 |
| | మొత్తము | 2,035 | 243,610 | 1,936 | 1,835 | 1,549 |



**సమీకృత పంట యాజమాన్యంపై పొలంబడి నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి, హత్నూర, మెదక్ జిల్లా.**

| అంశాలు | యూనిట్ | సంఖ్య |
|---|---|---|
| **సంస్థాగత అభివృద్ధి** | | |
| ప్రాజక్టులోని సహాయసంస్థలు | నం | 260 |
| సహాయ సంస్థలకు కేటాయించిన చెరువులు | నం | 2008 |
| తయారు చేయబడిన చెరువు అభివృద్ధి యాజమాన్య ప్రణాళికలు | నం | 1938 |
| శిక్షణ పొందిన నీటివినియోగదారుల సంఘం యాజమాన్య కమిటీ సభ్యులు | నం | 31860 |
| శిక్షణ పొందిన నీటివినియోగదారుల సంఘం ఉప సంఘాల సభ్యులు | నం | 32700 |
| శిక్షణ పొందిన పారా వర్కర్లు | నం | 7054 |
| భవిష్య నిధి(కార్పస్) | రూ/లక్షల్లో | 403 |
| శ్రమదానం | రూ/లక్షల్లో | 233 |
| తయారుచేయబడిన ట్రైబల్ అభివృద్ధి ప్రణాళికలు | సా.ని.వి.సం. | 47 |
| నీటి సంఘానికి అప్పగించిన చెరువులు | నం | 178 |
| **చిన్ననీటి పారుదల చెరువుల అభివృద్ధి** | | |
| పరిపాలనాపరమైన మంజూరీలు | చెరువులు | 1936 |
| సాంకేతిక మంజూరీలు | చెరువులు | 1868 |
| నీటి వినియోగదారుల సంఘం చేపట్టిన పనులు | చెరువులు | 1835 |
| ప్రారంభింపబడిన టెండరు పనులు | చెరువులు | 1549 |
| 100 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 362 |
| 75-100 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 154 |
| 50-74 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 136 |
| 25-49 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 124 |
| 01-24 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 767 |
| **భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం (PGM)** | | |
| ఎంపిక చేయబడిన చెరువులు | నం | 315 |
| ఏర్పాటు చేయబడిన పిజియమ్ గ్రూపులు | నం | 2271 |
| పిజియమ్ గ్రూపుల్లో సభ్యులు | మగ | 18501 |
| పిజియమ్ గ్రూపుల్లో సభ్యులు | ఆడ | 17174 |
| పిజియమ్‌లో శిక్షణ పొందిన రైతులు | నం | 4992 |
| మాడ్యుల్-1: భాగస్వామ్య భూగర్భజల యాజమాన్య అవశ్యకత మరియు అంచనా | నం | 265 |
| మాడ్యుల్-2: భాగస్వామ్య నీటి పర్యవేక్షణ పరికరాల వాడకం | నం | 245 |
| మాడ్యుల్-3: పంటనీరు ప్రణాళిక | నం | 114 |
| సమాచారం సేకరిస్తున్న పిహెచ్‌ఎమ్ వాలంటీర్లు | నం | 1225 |
| నిర్వహించిన పంట-నీరు ప్రణాళిక వర్కుషాపులు | చెరువులు | 111 |
| **వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవా కార్యక్రమాలు** | | |
| ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు | నం | 2794 |
| ఏర్పాటు చేసిన వర్మికంపోస్టు గుంతలు | నం | 527 |
| నిర్వహించిన కిసాన్ మేళాలు | నం | 436 |
| చేపపిల్లలు వదిలిన చెరువులు | నం | 489 |
| శిక్షణ పొందిన గోపాలమిత్రులు | నం | 378 |
| కొనుగోలు చేసిన విత్తన పొట్టేళ్ళ యూనిట్లు | నం | 18 |
| ఏర్పాటు చేయబడిన మార్కెటింగ్ గ్రూపులు | నం | 367 |

# సమాజ ఆధారిత సంస్థల బలోపేతం

నాపేరు కీమా నాయక్. మాది నల్గొండ జిల్లా పెద్ద ఊర మండలములోని మారుమూల గ్రామమైన తిమ్మాయపాలెం. మా గ్రామంలోని పెద్ద చెరువు క్రింద 137 హెక్టార్ల ఆయకట్టు ఉన్నది. గత ఎన్నికలలో నేను పెద్ద చెరువు నీటివినియోగదారుల సంఘానికి అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాను.

నేను అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత పూర్తిగా పాడైపోయిన చెరువును మరమ్మత్తు పనులు చేపట్టి అభివృద్ధి చేయాలని నిర్ణయించుకొన్నాను. ఇలాంటి సందర్భములో గ్రీన్‌క్రాస్ సొసైటీ సహాయసంస్థ వారు మా గ్రామానికి వచ్చి ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము గూర్చి తెలియచేశారు. సహాయసంస్థవారు అనేక సమావేశాలు, వర్కుషాపులు ఏర్పాటు చేసి ప్రాజెక్టు యొక్క లక్ష్యాలు, ఉద్దేశ్యాలను తెలియజేశారు.



భవిష్యనిధి ఏర్పాటు చేసుకోవడంపై చర్చించుకుంటున్న నీటి సంఘం.

భవిష్యత్తులో చెరువు యొక్క నిర్వహణ మరియు యాజమాన్య బాధ్యతలను నీటి సంఘానికే అప్పగిస్తారని, అందుకొరకు ఎంతో నిధులు కావలసి వుంటుందని తెలియచేశారు.

ఒక సమావేశములో చెరువుయొక్క భవిష్యత్ నిర్వహణ మరియు యాజమాన్యము కొరకు నిధులను ఏ విధముగా సమకూర్చుకొనవలెననే అంశముపై చర్చించడం జరిగింది. చెరువు ఆయకట్టుదారులు భవిష్యనిధి యొక్క ప్రాముఖ్యతను గుర్తించినందున ఉత్సాహంగా నిధులను సమకూర్చుకొనే అనేక మార్గాల గూర్చి చర్చిండం జరిగింది. ఇది మాకు భవిష్యనిధిని ఏర్పాటు చేసుకొనుటకు, అభివృద్ధి చేసుకొనుటకు ఎంతగానో తోడ్పడింది.

నీటివినియోగదారుల సంఘము మేనేజ్‌మెంట్ కమిటి భవిష్యనిధికి సంబంధించిన అంశాన్ని ప్రతి సమావేశములోను చర్చించి సాధించిన ప్రగతిని సభ్యులకు తెలియచేయడం జరిగింది. దీని ఫలితముగా నెమ్మదిగా భవిష్యనిధి అక్కౌంట్‌లో రూ.75,520/- జమ చేయబడినవి. నల్గొండ జిల్లాలోని భవిష్యనిదిని మంచిగా జమచేసిన నీటి సంఘాలలో మా సంఘం ఒక్కటైనందుకు మాకు చాలా గర్వముగా వున్నది.

**"సహాయక సంస్థ మరియు ప్రాజెక్టు సిబ్బంది సూచించిన సులభమైన పద్ధతుల ద్వార మాకు కావలసిన ఆర్థికవనరులను భవిష్యనిధి క్రింద జమచేయడంలో సఫలీకృతులయ్యాము. మరమ్మత్తు పనులు పూర్తి అయిన తరువాత ఈ నిధులతో భవిష్యత్‌లో మా చెరువును చాలా జాగ్రత్తగా కాపాడుకోగలమని" శ్రీ కీమానాయక్ సంతోషంగా తెలియజేశారు.**

# సక్రమ నీటి యాజమాన్య ఆచరణ

వేమలూరు, అట్లూరు మండలం, కడప జిల్లా లోని ఒక మారుమూల గ్రామం. ఈ గ్రామంలోని పాత చెరువు ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకం క్రింద మరమ్మత్తులు చేపట్టుటకు ఎంపిక చేయబడినది. ఈ చెరువు యొక్క ఆయకట్టు 80 హెక్టార్లు. సహాయసంస్థ పెయిడ్ సిబ్బంది మరియు జిల్లా ప్రాజెక్టు యూనిట్ సిబ్బంది నీటి సంఘము యొక్క పటిష్టత కొరకు అనేక శిక్షణ కార్యక్రమాలను, క్షేత్ర సందర్శనలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నీటి సంఘము ఉపాధ్యక్షుడు శ్రీ పి.వెంకట సుబ్బారెడ్డి ప్రాజెక్టు కింద ఇదివరకే అభివృద్ధి చేయబడిన కామసముద్రం చెరువును సందర్శించడం జరిగింది.

క్షేత్ర సందర్శన తరువాత వెంకటసుబ్బా రెడ్డికి స్పష్టమైన లక్ష్యం ఏర్పడింది. కామ సముద్రం క్షేత్ర సందర్శన యొక్క అనుభవాన్ని ఇతర సంఘ సభ్యులతో చర్చించడం జరిగింది.

"చెరువు యొక్క గ్యాప్ ఆయకట్టుకు నీటిని అందించడంలో కామసముద్రం వారు అవలంబించిన విధానాన్ని నాకు తెలుపమని నీటి సంఘ సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. కామసముద్రం నీటి సంఘ సభ్యులు కేటాయించిన నిధులతో ముళ్ళపొదల తొలగింపు, కట్టను పటిష్టపరచడం, పంటకాలువల మరమ్మత్తులు చేయించినామని చెప్పినారు. కామసముద్రం నీటి సంఘ సభ్యులు తీసుకొన్న తెలివైన నిర్ణయాలను అభినందించడం జరిగింది".

"ప్రాజెక్టు కార్యక్రమాలు మొదలుకాక పూర్వము నాకున్న 2 ఎకరాల భూమిని నాకున్న బోరుబావి నీటితో కలిపి అతి కష్టముతో సాగుచేసేవాడిని. అయితే ప్రస్తుతము చెరువు నీటితోనే రెండు ఎకరాలలో పంట పండించుకొంటూ సంతోషంగా వున్నాను". **- శ్రీ పుల్లయ్య**

కామసముద్రం నీటి సంఘము గురించి శ్రీ వెంకట సుబ్బారెడ్డి ద్వారా విన్న వేమలూరు నీటి సంఘ సభ్యులు ప్రస్తుతము ఒక స్థిర నిర్ణయాని కొచ్చారు. అది "కామసముద్రం నీటి సంఘము చేయగలిగినది మనమెందుకు చేయలేము. మనము కూడా అదేవిధంగా చేద్దాం".

# విచక్షణాయుత నీటి యాజమాన్యం

శ్రీ వినయ్ కుమార్, ఐ.ఎఫ్.యస్. రాష్ట్ర పథక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ సమాజ ఆదారిత చెరువుల యాజమాన్య పథకం, హైదరాబాద్ గారు డిసెంబరు 2010లో మెదక్ జిల్లా, మెదక్ మండలం, నాగాపూర్ గ్రామంలోని ఊరచెరువును సందర్శించి నీటి యాజమాన్య కమిటి మరియు వాటి ఉప కమిటి సభ్యులలో చర్చ జరిపి ప్రాజెక్ట కార్యక్రమాల అమలు మరియు వాటి యొక్క నాణ్యత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా మహిళ గ్రూపు సభ్యులలో కూడా చర్చించి వారి యొక్క అభిప్రాయాలను మరియు ప్రాజెక్టులో వారి భాగస్వామ్యాన్ని తెలుసుకోవడం జరిగింది.

రాష్ట్ర పథక సంచాలకులు నీటి సంఘ యాజమాన్య కమిటి యొక్క పనితీరు మరియు మహిళల భాగస్వామ్యాన్ని ప్రశంసించినారు.

భౌతిక పనులను పరిశీలించిన తరువాత పనుల ఉపకమిటి పనితీరును వారి భాగస్వామ్యాన్ని మెచ్చుకోవడం జరిగినది. అదేవిధంగా వారికి **అందుబాటులో నీటి వనరులను పూర్తి స్థాయిలో యాజమాన్యం చేసుకోవాలని ప్రోత్సహించారు.**



నీటి సంఘ యొక్క ఆర్థిక ఉపకమిటి సభ్యులతో చర్చిస్తున్న ఎస్.పి.డి

## సమర్థవంతమైన 'వారబంది' పద్ధతిని అమలు చేయుచున్న హోతే నీటి వినియోదారుల సంఘం

చెరువు నీటిని సక్రమంగా వినియోగిస్తూ ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించటానికి 'వారాబంది' పద్ధతిని అమలు చేయవలసిన ఆవశ్యకత గురించి నీటి సంఘ సమావేశాలలో చర్చించడం జరిగింది. నీటి సంఘ సభ్యులకు 'నీటిపారుదల అభివృద్ధి పథకాలపై' శిక్షణ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. అయితే వారాబంది పద్ధతిని సమర్ధవంతముగా అమలు చేయుటకు నీటి సంఘ సభ్యులను చైతన్యపరచడం చాలా అరుదు.

చిన్నల కొత్తూరు గ్రామములోని నీటి సంఘము సభ్యులు ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకము ద్వారా 'వారాబంది' పద్ధతిని సమర్ధవంతముగా అమలుపరుస్తూ ఇతర నీటి సంఘాలకు ఆదర్శముగా నిలవడం జరిగింది.

శ్రీ గులిశెట్టి లక్ష్మణస్వామి, నీటి సంఘం అధ్యక్షుడు ఆదర్శ లక్షణాలు గల నాయకుడు. అతని ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్ర సరిహద్దులో వున్న హోతా చెరువు ఒక విజయాన్ని చేరుకోవడం జరిగింది. ఈ చెరువు క్రింద 53 హెక్టార్ల ఆయకట్టు ఉండగా 39.67 హెక్టార్లకు సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభమైనపుడు నీటి సంఘము సంవత్సరములో 2 లేక 3 పర్యాయములు మాత్రమే సమావేశమయ్యేది. వీరికి చెరువు నిర్వహణ మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన లేకపోయెను. వీరికి నీటి సంఘము యొక్క విధులు బాధ్యతలపై అవగాహన లేదు. అయితే వారు సాంప్రదాయపద్ధతుల ద్వారా నీటి విడుదలను చేసి అజమాయిషీ చేసుకొనేవారు.

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య యాజమాన్య. పథకము క్రింద చెరువును ఎంపిక చేసుకొన్న తరువాత "గెస్ట్" అనే సహాయసంస్థ ద్వారా నీటి సంఘమునకు అవసరమైన సహాయ సహకారాలను అందివ్వడం జరిగింది. నీటి సంఘము, దాని యొక్క ఉపకమిటీలు, పారావర్కర్‌లకు వారియొక్క విధులు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. సహాయసంస్థ సిబ్బంది నీటి సంఘ సభ్యులను చైతన్య పరచి, చెరువు అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొనేటట్లు చేయుటలో సఫలీకృతులైనారు. ఇప్పుడు నీటి సంఘము 'వారాబంది' ప్రణాళికను తయారుచేసుకొని సమర్ధవంతముగా అమలు చేయడం జరుగుచున్నది. వీరియొక్క ఈ ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరు ప్రశంశిస్తున్నారు. నీటి యాజమాన్య ఉప కమిటి, యాజమాన్య కమిటితో కలిసి పంట-నీటి ప్రణాళికతో 'వారబంది' పద్ధతిని ఏర్పాటు చేసుకొని నీటి సంఘం తీర్మానాల పుస్తకంలో వ్రాసుకొని మరియు వారి కార్యాలయములో ప్రదర్శించుకోవడం జరుగుచున్నది.

**వారాబంది షెడ్యూలు ప్రకారం నీటి సంఘాల సభ్యులు చిట్టచివరి ఆయకట్టు భూములకు కూడా నీటిని అందిచగలుగుచున్నారు. నీటి సంఘ సభ్యులకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు మరియు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు సహాయసంస్థ సిబ్బందిని మరియు జిల్లా ప్రాజెక్టు యూనిట్ సిబ్బందిని నీటి సంఘం అధ్యక్షుడు మరియు సభ్యులు అభినందిస్తున్నారు.**

## భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం (పి.జి.యమ్)

### భూగర్భజలం ద్వారా ఉత్పాదకత పెంపు - విజయానికి శ్రీ మూర్థనప్ప మంత్రం

ఉపరితల నీటిలభ్యత లేని ప్రాంతంలోని రైతులకు భూగర్భజలాలే జీవనాధార వ్యవసాయ వనరులు. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రాంతాలైన అనంతపురం లాంటి జిల్లాలలో లక్షలాది వ్యవసాయదారుల జీవనోపాధులు భూగర్భజలాలపైననే ఆధారపడ్డాయి. పూర్తిగా భూగర్భజలాల ఆధారిత వ్యవసాయం పైనే రైతుల జీవనం సాగించడానికి మచ్చుతునకగా కర్నాటక రాష్ట్ర సరిహద్దులో గల అమరాపురం మండలాన్ని చెప్పుకోవచ్చు.

సాధారణంగా రైతులు విలువైన నీటి వనరులను వినియోగించి వరి మొదలైన ఎక్కువ నీటి అవసరం గల పంటలను వేస్తుంటారు. దీంతో పెట్టుబడులు ఎక్కువగా ఉంటు ఆదాయం స్వల్పంగా ఉంటుంది. ఈ సంస్కృతికి కారణం బహుశా ఉచిత విద్యుత్తు సరఫరానేమో ! చాలాసార్లు ఎక్కువ నీటివినియోగం కల వరి మొదలైన పంటలకు బదులుగా ఆరుతడి



మూర్థనప్ప తమలపాకు తోట పెంపకం

పంటలు, పండ్లతోటలు, పూలు మొదలైన వాటి సాగుకు ప్రోత్సహించి నప్పటికి ఫలితం మాత్రం చాలా స్వల్పం. ఈ పరిస్థితుల్లో ప్రతి యూనిట్ భూగర్భజల వినియోగానికి అత్యంత ఉత్పాదక సాధనకు అమరాపురం మండలములోని మారుమూల గ్రామమైన ఊడుగూరు గొప్ప ఉదాహరణ. భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యాన్ని ప్రధాన సూచికగ ఇక్కడి రైతుల ఉత్పాదకత దేదీప్య మానంగా వెలుగుతోంది.

చెరువు ప్రభావిత భూగర్భజల ప్రాంతంలో భూగర్భజల వినియోగ దారులు చాలమంది ఉన్నందున, ఈ చెరువును "భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం కార్యక్రమాల" అమలుకు ఈ ప్రాజెక్టు ద్వారా గుర్తించారు. చెరువు విస్తీర్ణం 46.8 హెక్టార్లు. చెరువు ప్రభావిత భూగర్భజల ప్రాంతం 54 హెక్టార్లు. ప్రభావిత ప్రాంతంలో మొత్తం 35 బోర్లు ఉన్నాయి. వీటిలో 34 బోర్లతో 16.50 హెక్టార్లలో తమలపాకు తోట, వక్కవంటి వాణిజ్య పంటల సాగుచేయుచున్నారు. భాగస్వామ్య నీటి పర్యవేక్షణ పరికరాలను ఐదుగురి బోర్లకు బిగించడం జరిగింది. భూగర్భజల నీటిమట్టాలు, నీటి పరిమాణం మొదలైన అంశాలను పరిశీలించి నమోదుకు అవసరమైన శిక్షణలను సంబంధిత రైతులకు ఇచ్చినారు. వారు భూగర్భజల మట్టాలు, పరిమాణం మొదలైన వివరాలను క్రమంగా సేకరిస్తున్నారు.

పెనుగొండ రెవెన్యూ డివిజినల్ కార్యాలయం నుండి 90 కి.మీ. దూరంలో ఈ ఉడుగూరు గ్రామం ఉంది. సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకంలో భాగంగా ఈ గ్రామంలోని చెరువు పునరుద్ధరణకు ఎంపికైంది. ఈ ప్రాంతంలో ఒక సంవత్సరంలో 450 నుంచి 470 మి.మీ

| పంట | పెట్టుబడి హెక్టారుకు రూ॥ | దిగుబడి హెక్టారుకు (క్వింటాల్స్) | నికర ఆదాయం (రూ.లలో) | వరి పంటతో పోల్చినప్పుడు నికర ఆదాయంలో పెరుగుదల (హెక్టారుకు) |
|---|---|---|---|---|
| వరి | 30,000 | 60 | 24,000 | |
| తమలపాకు తోట | 1,20,000 | 150 పెండాళ్ళు | 1,80,000 | 6 రెట్ల కంటె ఎక్కువ |
| వక్క తోట | 1,20,000 | 150 | 1,50,000 | 5 రెట్ల కంటె ఎక్కువ |

వర్షపాతం మాత్రమే పడుతుంది. ఉపరితల నీటి వనరులు లేని కారణంగా ఎప్పుడైతే వర్షపాతం ఉంటుందో అప్పుడు మాత్రమే చెరువులో నీరు చేరుతుంటుంది. ప్రతి ఇద్దరిలో ఒకరు వారి పొలాల్లో ఒకటి లేదా రెండు బోర్లు వేసుకున్నారు.

విచక్షణాయుతంగా భూగర్భజలం వాడకంద్వారా ఉత్పాదకత 5-6 రెట్లు పెరగటం జరిగింది. ఇక్కడ పండిన పంటలపై వచ్చిన ఆదాయాన్ని విశ్లేషిస్తే 16.5 హెక్టార్ల తమలపాకు తోట మరియు వక్కతోటలలో వచ్చిన మొత్తం ఆదాయం 46.50 లక్షలైతే, 20 హెక్టార్లలో సాంప్రదాయ పంటల ద్వారా వచ్చిన ఆదాయం 10.80 లక్షల రూపాయలే. సాంప్రదాయ పంటలైన వరి పంట సాగులో వచ్చిన ఆదాయం తక్కువ, వాణిజ్య పంటలైన తమలపాకు తోట, వక్క సాగు ద్వారా వచ్చిన ఆదాయం చాలా ఎక్కువగా వున్నట్లు స్పష్టంగా కనబడుతుంది.

"నా పేరు యం. యస్.మూర్థనప్ప, నాకు 80 సంవత్సరాలు. నాకు ఆరు ఎకరాల పొలం ఉంది. వ్యవసాయంలో నా కొడుకులు, కూతుర్లు సహాయపడుతుంటారు. 1986లో ఊడుగూరు గ్రామంలో వ్యవసాయం కోసం మొట్టమొదట బోరు వేసిన వ్యక్తిని నేనే. 210 అడుగుల లోతుకు వేసిన ఈ బోరుకు 12 స్టేజిలు కలిగిన 10 హె.పి. మోటారును 200 అడుగుల లోతుకు దించినాను. నేను వేసిన ఇంకొక బోరులో చాల తక్కువ నీరు పడింది".

"తగినంత ఆదాయం వస్తుందని కుంటేనే పెట్టుబడి పెడతాను. నా పొలము రెండుచోట్ల ఉంది. రెండు పొలాల మధ్య దూరం దాదాపు 1/2 కి.మీ. ఉంది. ఈ పొలాలకు, రెండు బోర్ల నుంచి నీరు పారించుకొనుటకు వీలుగా 2 లక్షల రూపాయలు వెచ్చించి పైపులు వేసుకున్నాను. ఇంటికి దగ్గరగా ఉన్న 1.5 ఎకరాలలో ఆకుతోట పంటవేస్తాను. నేను ట్రాక్టరు కూడ కొనుక్కొన్నాను".

వాణిజ్య పంటల ద్వారా అధిక ఆదాయము పొందవచ్చునని నాకు 20 సంవత్సరాల క్రితమే ఆలోచన వచ్చింది. ఆకుతోట, వక్క తోట అధిక లాభాలు గల పంట. కుటుంబ అవసరాలకు కావలసినంత వరి కొరకు చెరువు క్రింద గల 1/2 ఎకరా పొలంలో వరిసాగు చేస్తాను. ఈ వాణిజ్య పంటల ద్వారా నాకు వస్తున్న ఆదాయాన్ని చూసిన మా గ్రామములోని చాలామంది రైతులు 1 నుంచి 2 ఎకరాల వక్క మరియు ఆకు తోటల ద్వారా మంచి ఆదాయాన్ని పొందగలుగుచున్నారు.

శ్రీ మూర్థనప్ప భూగర్భజలాల సాగునీటి వినియోగంలో ఉన్న వాణిజ్య సూత్రాన్ని బాగా అర్థం చేసుకోగలిగారు. **"ఆకుతోట మరియు వక్కతోట పంటలు అధిక శ్రమతో కూడిన పంటలు అయితే అధిక నికర ఆదాయం ద్వారా దీనిని సమర్థించవచ్చు".**

**"నా బోరును కూడ భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం కార్యక్రమంలో ఒక పరిశీలన బోరుగా ఎంపిక చేశారు. ప్రాజెక్టు ద్వారా ఇచ్చిన పరికరాల సహాయంతో భూగర్భజల మట్టాలు, నీటి పరిమాణాన్ని కొలిచే పద్ధతులు నేర్చుకుంటున్నాను. ఈ కార్యక్రమం నీటి ఎద్దడి ఉన్న పరిస్థితుల్లో పంటలకు ఇబ్బంది కలగకుండా ముందే పంటల ప్రణాళిక చేసుకోవడానికి ఉపయోగపడుతుందని, శ్రీ రంగయ్య, ట్రెయినింగ్ రిసోర్స్ పర్సన్ చెప్పారు".**

## వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవలు

### దుక్కిరహిత మొక్కజొన్న సాగు విధానం

కరీంనగరు జిల్లాలో ఖరీఫ్ వరిపంట తర్వాత ఎక్కువ మంది రైతులు రబీలో కూడ వరినే సాగుచేయుచున్నారు. అలా చేయుటవలన కొన్నిసార్లు నీటి యెద్దడి ఏర్పడి వరిపైరు ఎండిపోయిన సందర్భాలు ఉన్నాయి.



**వరిచెత్త పొలములో పరుపు: అంతర చిత్రం - గట్టి వేరు వ్యవస్థ**

ఈ జిల్లాలో ఖరీఫ్ వరి పంట తర్వాత మొక్కజొన్న సుమారు 13,000 నుండి 15,000 హెక్టారులలోదుక్కి తయారుచేసుకొని సాగు చేయుచున్నారు. ఈ సాగు విధానములో అధిక ఖర్చుతో సహా పైరు విత్తుటకు రెండు నుండి మూడు వారములు ఆలస్యము జరుగుచున్నది.

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము, హైదరాబాద్ ద్వారా దుక్కిరహిత మొక్కజొన్న పెంచువిధానమును 2007-08 సంవత్సరములో అభివృద్ధి చేయటం జరిగింది. ఈ పద్ధతిని కృషి విజ్ఞాన కేంద్రంవారు 12 ప్రదర్శన క్షేత్రాలలో సాగు పరిజ్ఞానాన్ని పరిశీలించినారు. ఎక్కడైతే వరి గడ్డి అందుబాటులో వుంటుందో ఆ పొలాలలో మొక్కజొన్న పంటను తక్కువ సాగు నీటితో మరియు తక్కువ దుక్కిదున్నే ఖర్చుతో సాగు చేయవచ్చు.

కృషి విజ్ఞాన కేంద్రం అంచనా ఫలితాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకం క్రింద 2009-10 సంవత్సరంలో రబి పంట కాలములో కరీంనగర్ జిల్లా, భీమాదేవరపల్లి మండలం, కొత్తపల్లి గ్రామంలోని శ్రీమతి మంజుల మహిళా ఆయ కట్టుదారు పొలంలో ప్రదర్శన కొరకు ఎంపిక చేయటం జరిగింది.

ప్రదర్శన క్షేత్రము దగ్గర ఏర్పాటు చేసిన పొలంబడి రోజున వచ్చిన ఆయకట్టుదారులు ఈ మొక్కజొన్న పెంపు విధానములో ఈ క్రింది మెళుకువలు గమనించినారు.

- ఈ విధానంలో దిగుబడి సాధారణ సాగు కన్న అధికంగా ఉన్నది.
- వరిపంట తరువాత చెరువు క్రింద రబికాలంలో అందుబాటులో ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణం సాగు చేయవచ్చు. వరి పండించిన పొలంలో వరిగడ్డి పరచటం వలన 3 వంతుల సాగు నీరు వాడకం తగ్గించవచ్చును.
- వ్యవసాయ ఖర్చులు తగ్గించగలిగారు.
- వరిగడ్డి పరుచటం వలన కలుపు మొక్కల నివారణ సమగ్రముగా చేయగలిగారు.
- ప్రక్క వేళ్ళు బలముగా వుండి తీవ్రగాలుల నుంచి రక్షణ
- ప్రస్తుత విద్యుత్ కోతల దరిమిలా రాత్రులు నీరు కయ్యలు లేకుండా నేరుగా నీరుపారే విధానము, వెసులుబాటు.
- పరిచిన వరిగడ్డి నీరు పీల్చుకొని పైరు కోత దశకు వచ్చేవరకు మంచి సేంద్రీయ ఎరువు క్రింద తయారగుట.

దుక్కిరహిత మొక్కజొన్న సాగు విధానములో కరీంనగర్ జిల్లాలో హెక్టారుకు రూ. 8,482/- సాగు ఖర్చు తగ్గినప్పటికి, సాధారణ దిగుబడి వచ్చినది.



2009-10 రబి సీజనులో నిర్వహించిన దుక్కిరహిత మొక్కజొన్న ప్రదర్శనా క్షేత్రం

## దుక్కిరహిత మొక్కజొన్న సాగు

| క్రమ సంఖ్య | పని వివరములు | దుక్కి రహిత సాగు విధానము | సాధారణ సాగు విధానము |
|---|---|---|---|
| 1 | భూమి తయారు చేయు ఖర్చు (రూ॥) | - | 3878 |
| 2 | భూమి తయారు చేయు సమయము(రోజులు) | - | 15 |
| 3 | విత్తనము కిలో/ హెక్టారుకు | 40 | 50 |
| 4 | విత్తనము ఖరీదు (రూ॥) | 4,000 | 5,000 |
| 5 | విత్తిన దూరము (సెం.మీ) | 60×20 | 45×20 |
| 6 | విత్తన సాంద్రత | 81,510 | 108,680 |
| 7 | విత్తిన కూలీల సంఖ్య | 40 | 20 |
| 8 | విత్తుటకు కూలీల ఖర్చు | 4000 | 3211 |
| 9 | కలుపు నివారణ మందు ఖర్చు (రూ॥) | 2740 | 1580 |
| 10 | రసాయన ఎరువుల ఖర్చు (రూ॥) | 6,896 | 6,896 |
| 11 | అంతర సేద్యము ఖర్చు (రూ॥) | - | 3,463 |
| 12 | కలుపు నివారణపు ఖర్చు (రూ॥) | - | 513 |
| 13 | పురుగు నివారణ మందుల ఖర్చు (రూ॥) | 2,702 | 3,136 |
| 14 | నీటి తడుల సంఖ్య | 8 | 12 |
| 15 | నీటిపారుదలకు అయిన సమయము (గంట) | 17.66 | 23 |
| 16 | నీటిపారుదలకు అయిన నిర్వహణ ఖర్చు(రూ॥) | - | 3,949 |
| 17 | పంట ఒరిగే శాతం | 6% | 22% |
| 18 | పంట సమయము (రోజులు) | 115 | 118 |
| 19 | పైరు కోత, నూర్పిడి మరియు అమ్మకము (రూ॥) | 5,977 | 5,952 |
| 20 | వ్యవసాయ ఖర్చులు (రూ॥) | 26,315 | 37,578 |
| 21 | హెక్టారుకు దిగుబడి క్వింటాళ్ళలో | 65.45 | 62.49 |
| 22 | మొక్కజొన్న అమ్మకము క్వింటాలుకు | 840 | 840 |
| 23 | మొత్తము ఆదాయము (రూ॥) | 54,978 | 52,491 |
| 24 | నికర ఆదాయము (రూ॥) (మొత్తం ఆదాయం - వ్యవసాయ ఖర్చులు) | 28,663 | 14,913 |

శ్రీమతి మంజుల మొక్కజొన్న రైతులకు తన సందేశములో దుక్కిరహిత సేద్య పద్ధతి అవలంబించిన అధిక ఆదాయము తీయవచ్చునని అనుభవరీత్యా తెలిపారు.

## దశ తిరిగిన రంగారెడ్డి చెరువు మత్స్యకారుల జీవితాలు

40 హె॥ల ఆయకట్టుతో రంగారెడ్డి చెరువు, రుద్రవరం గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా కేంద్రమునకు 106 కి.మీ. దూరంలో ఉన్నది. ఈ గ్రామ ప్రజలకు వ్యవసాయం, చేపలు పెంపకం మరియు రోజువారి కూలి పనులు ము॥నవి ఆదాయ మార్గాలు. ఈ చెరువు యొక్క నీటి విస్తరణ ప్రాంతం 62 హెక్టార్లు.

జులై 2007 సంవత్సరంలో "సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య పథకం" క్రింద రంగారెడ్డి చెరువును ఎంపిక చేసి అభివృద్ధి పనులను అమలుచేయుటలో సహకారం కొరకు నవయూత్ అసోసియేషన్ సహాయక సంస్థకు కేటాయించడమైనది. చెరువులో భౌతిక పనులు చేయడమే కాకుండ, ప్రాజెక్టు క్రింద చెరువు ఆధారిత జీవనోపాధులలో భాగంగా చేపలపెంపకం పెంపొందించటం జరిగింది.

సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య పథకం అమలుచేయక ముందు రుద్రవరం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు చేపల ఉత్పత్తికి తక్కువ పెట్టుబడి పెట్టి తక్కువ ఆదాయం పొందేవారు. కొద్దిమంది సంఘం సభ్యులు మాత్రమే చేపల పెంపకంలో పాల్గొనేవారు మిగిలినవారు వ్యవసాయ కూలీలుగా గడిపేవారు. సాధారణంగా రంగారెడ్డి చెరువులో 6 టన్నుల చేపలు మాత్రమే దిగుబడి తీసేవారు.

ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన మత్స్యకార సంఘ సభ్యులకు మత్స్యశాఖ ద్వారా చేపల పెంపక యాజమాన్య పద్ధతులు మొదలగువాటిపై శిక్షణ



సామూహికంగా చేపల మార్కెటింగ్ చేస్తున్న మత్స్యకారులు

ఇవ్వడమైనది. చేపల పెంపకంలో ఆదర్శముగా ఉన్న పశ్చిమ గోదావరి జిల్లాలోని కైకలూరుకు మత్స్య పరిశ్రమ సహకార సంఘం సభ్యులను క్షేత్ర ప్రదర్శనకు తీసుకెళ్ళటం జరిగింది.

31 అక్టోబరు 2008న నాలుగు రకాలైన చేపపిల్లలు 100 మి.మి. సైజులో 80000 చేపపిల్లలను రంగారెడ్డి చెరువులో వదలటం జరిగింది. వాటి వివరములు :

| సంఖ్య | చేపపిల్లల రకం | సైజు మి.మి. | వదిలిన చేపపిల్లల సంఖ్య |
|---|---|---|---|
| 1 | బొచ్చె | 100 | 30,000 |
| 2 | శీలావతి | 100 | 15,000 |
| 3 | జయంత్ రోహు | 100 | 20,000 |
| 4 | గడ్డిచేప | 100 | 15,000 |
| | **మొత్తం** | | **80,000** |

**రంగారెడ్డి చెరువు, రుద్రవరం మండలం, కర్నూలు జిల్లా చేపల అభివృద్ధి యొక్క ఆదాయ లబ్ధి**

ఆరునెలలు తరువాత ఏప్రిల్, 2001, మత్స్యకారులు 10.45 టన్నుల చేపలను రంగారెడ్డి చెరువు నుంచి ఉత్పత్తి చేయటం జరిగింది. గతంలో పోల్చుకుంటే, వారు 74 శాతం అదనంగా ఉత్పత్తిని తీశారు. ప్రతిరూపాయి పెట్టుబడికి 3.54 రూపాయలు ఆదాయ అభివృద్ధిని పొందగల్గారు. ఇది హర్షించదగ్గ ఆదాయ లబ్ధి శాతం.

| అంశం వారీగా ఆదాయ వ్యయములు | రూ॥లలో |
|---|---|
| **చేపల ఉత్పత్తికి అయిన ఖర్చు** | |
| ❁ చేపపిల్లల కొనుగోలు విలువ | 30,000 |
| ❁ చేపలను పట్టడానికి అయిన ఖర్చు | 10,000 |
| ❁ రవాణా ఖర్చులు | 6,000 |
| **మొత్తం ఖర్చులు** | **46,000** |
| **చేపల అమ్మకం వల్ల వచ్చిన ఆదాయం టన్ను రూ.20,000/-** | |
| ❁ 10.45 టన్నుల చేపల అమ్మకం (10.45 × 20,000). | 2,09,000 |
| **వచ్చిన లాభం (రూ.2,09,000 - 46,000)** | **1,63,000** |

రంగారెడ్డి చెరువు యొక్క మత్స్య పరిశ్రమ సహకార సంఘం ద్వారా సాధించిన అభివృద్ధి మరియు విజయాన్ని ఇతర గ్రామాల చేపల సంఘాల వారు వచ్చి నేర్చుకోవటం జరుగుచున్నది. చేపల సంఘం వారు చాలా సంతోషంగా వున్నారు మరియు వారు సాధించిన విజయాన్ని చెప్పుకోవటానికి ఎంతో గర్విస్తున్నారు. ఈ గ్రామాన్ని సందర్శించి తిరిగి వెళ్ళేటప్పుడు ఇతర చేపల సంఘం సభ్యులు వాళ్ళు కూడా ఇలాంటి విజయాన్ని సాధించాలని వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలని కంకణం కట్టుకున్నారు. అదేవిధంగా చేపల సంఘానికి కావలసిన సహాయాన్ని, సహకారాన్ని అందించాలని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రాజెక్టు వారిని కోరటం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకం ద్వారా అనుభవాలను పంచుకోవడం

డిసెంబరు 2010లో ఒరిస్సా సమాజ చెరువుల యాజమాన్య పథక సిబ్బంది ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల భాగస్వామ్య యాజమాన్య పథకంను సందర్శించిరి. దీనిలో భాగంగా ఒరిస్సా రాష్ట్ర ప్రాజెక్టు సిబ్బంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పథక సంచాలకులు మరియు ప్రాజెక్టు నిర్వహణ విభాగ సిబ్బందితో సమావేశమై ప్రాజెక్టు అమలు, వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చ చేసి విషయాలు తెలుసుకోవడం జరిగింది. మరియు డబీల్‌పూర్ మరియు శామీర్‌పేట్ చెరువుల నీటి సంఘాల సభ్యులతో మరియు జిల్లా పథక అమలు విభాగం, రంగారెడ్డి జిల్లా సిబ్బందితో సమావేశమై ప్రాజెక్టు అమలు విషయాలు తెలుసుకోవడం జరిగింది.

సందర్శన అనంతరం "**నీటిసంఘాల విషయంపై అవగాహనా మరియు చెరువులను పునరుద్ధరించే సున్నితమైన నిర్వహణ పరిధి ఆదర్శదాయకంగా ఉన్నది.** అదేవిధంగా ఎపిసిబిటియంపి లో వినూత్నతనమైన కార్యక్రమములు అనగా భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం, వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవలు కార్యక్రమాలు మరియు ఈ ప్రాజెక్టు యొక్క అనుభవాలు మా నీటిసంఘాలకు ఎంతగానో ఉపయోగపడతాయని" ఒరిస్సా రాష్ట్ర సిబ్బంది తమ అభిప్రాయాన్ని తెలియజేసినారు.

అదే క్రమంలో 24 నీటిసంఘ ప్రతినిధులు మరియు ఇద్దరు ప్రాజెక్టు అధికారులు 3 రోజుల (10-12 జనవరి 2011) క్షేత్ర పర్యటనకు శ్రీకాకుళం జిల్లాను సందర్శించటం జరిగింది. నీటిసంఘాల సభ్యులు, జిల్లా పథక అమలు విభాగ సిబ్బంది మరియు బుడతకాలవ, శోభనాపురం మరియు వసప నీటిసంఘాల సభ్యులతో సమావేశమై ప్రాజెక్టు అమలు విషయాలు తెలుసుకోవటం జరిగింది. సందర్శకులు ప్రాజెక్టు అమలులో కమ్యూనిటి భాగస్వామ్యాన్ని, ఉపసంఘాల పనితీరు మరియు ఆయకట్టు దారుల్లో ప్యారావర్కర్లను గుర్తించి ప్రాజెక్టు కార్యక్రమాలలో భాగస్వాములుగా చేయడాన్ని ప్రశంసించినారు.

ఈ సందర్శనను ముగించుకొని వెళ్ళేటప్పుడు మేము "**ఈ మూడు రోజులలో చాలా విషయాలు నేర్చుకొన్నాము. అదేవిధంగా మా ప్రాజెక్టులో నీటిసంఘాలను బలోపేతం మరియు సుస్థిరత సాధించడానికి ఎక్కువ కృషి చేస్తామని చెప్పటం జరిగింది**".



**OCTMP సభ్యులతో అనుభవాలను పంచుకొంటున్న నీటిసంఘాల సభ్యులు మరియు ప్రాజెక్టు సిబ్బంది.**

**రాష్ట్ర పథక సంచాలకులు**

**ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం**

**నీటి పారుదల మరియు అయకట్టు అభివృద్ధిశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,**
**జలసౌధ, మూడవ అంతస్తు, ఎర్రమంజిల్, హైదరాబాద్ - 500 082**

Website: www.apmitanks.in Email: pmu@apmitanks.in